★ **హెచ్‌ఎఫ్‌సిఎల్ (హిమాచల్ ఫ్యూచరిస్టిక్ కమ్యూనికేషన్స్) లిమిటెడ్ (500183) షేర్ యొక్క ప్రస్తుత పరిస్థితిని తెలియ జేయండి.**

**జ.** హెచ్‌ఎఫ్‌సిఎల్ 2013-14 ద్వితీయ త్రైమాసికంలో ఆర్జించిన రూ. 50.15 కోట్ల నికర లాభం కన్నా 37% ఎక్కువగా 2014-15 ద్వితీయ త్రైమాసికంలో రూ. 68.94 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. మరొక విధంగా చెప్పుకోవాలంటే 2013-14 మొదటి అర్ధ సంవత్సరంలో ఆర్జించిన రూ. 65.45 కోట్ల నికర లాభం కన్నా 111% ఎక్కువగా 2014-15 మొదటి అర్ధ భాగంలో రూ. 138.41 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2013-14 పూర్తి సంవత్సర కాలంలో ఆర్జించిన రూ. 147 కోట్ల నికర లాభానికి మించి, 2014-15 పూర్తి సంవత్సర కాలంలో రూ. 300 కోట్ల మేర నికర లాభాన్ని ఆర్జించబోతుంది. హెచ్‌ఎఫ్‌సిఎల్ షేర్ అద్భుతమైన మూలధన వృద్ధిని సంవత్సర కాలంలో అందించవచ్చు.